# Connecticut Birth to Three System

## ఒక కుటుంబ హ్యాండ్‌బుక్

మార్గదర్శిని 2: అర్హత కలిగిన పిల్లల కుటుంబాలకు

అందుబాటులో  ఉన్న సహాయ సహకారాల గురించిన పరిచయం



దీనితోపాటు ఇతర హ్యాండ్‌బుక్‌లు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి www.birth23.org.

CT Birth to Three System అనేది CT Office of Early Childhood (OEC, ఆఫీస్ ఆఫ్ ఎర్లీ చైల్డ్‌వుడ్)లోని ఒక విభాగం.

# సేవా సమన్వయకర్త అంటే ఎవరు, వారు నాకు ఎలా సహాయం చేస్తారు?

మీకు, మీ కుటుంబానికి  అవసరమైన వనరులను గుర్తించడంలో మీకు సహాయం చేసే Birth to Three బృందంలోని ఒక వ్యక్తే సేవా సమన్వయకర్త. అందుబాటులో ఉన్న ఆయా వ్యక్తులను, సమాచారాన్ని, వనరులను ఒక చోట చేర్చి మీ చిన్నారికి, మీ కుటుంబానికి మద్దతు అందేలా చూసే బాధ్యత ఆయనది. సేవా సమన్వయకర్త మీకు ఏవైనా సందేహాలు ఉంటే వాటికి సమాధానం ఇస్తారు, మొదట్లో తికమక పెట్టేదిగా కనిపించేదాన్ని కూడా మరింత సమర్థవంతంగా చేసుకోవడానికి సహాయం చేస్తారు.



ప్రారంభ జోక్య సహాయ సహకారాలు (ఫిజికల్ థెరపీ లేదా మాటలు, భాషా మద్దతులు వంటివి) అందించడంలో మీ సేవా సమన్వయకర్తకు నైపుణ్యం ఉంది; మరియు CT Birth to Three Systemలో సేవా సమన్వయకర్తగా పనిచేయడానికి సర్టిఫికేట్ పొందడానికి అదనపు శిక్షణ కూడా పూర్తి చేశారు. మీ కుటుంబం విషయంలో గుర్తించిన ప్రాధాన్యతలను మనసులో ఉంచుకుని, వారు వీటిని చేస్తారు:

- వివిధ మూలాల నుండి లభించే సేవలను, సహాయ సహకారాలను, సమాచారాన్ని సమన్వయపరచడంలో సహాయపడతారు
- మీ కుటుంబ రోజువారీ పనుల, కార్యకలాపాల సమయంలో మీ చిన్నారికి కొత్త నైపుణ్యాలు ఏయే విధాలుగా నేర్పించవచ్చో మీకు చెప్తారు
- మీ చిన్నారి గురించి మీకు ఉన్న సందేహాలకు సమాధానాలు కనుక్కోవడంలో మీకు సహాయపడతారు
- ఇతర కుటుంబాలను సంప్రదించే అవకాశాలు దొరికేలా మీకు సహాయపడతారు
- మీ చిన్నారికి, కుటుంబానికి సహాయం అందించే మెడికల్ ప్రొవైడర్లు, శిశు సంరక్షణ సిబ్బంది లాంటి ఇతర నిపుణులతో మాట్లాడే విషయంలో మీకు సహాయం చేస్తారు
- మీకు ఉపయోగపడే రాష్ట్ర, సమాజ వనరుల గురించిన సమాచారం ఇస్తారు
- మీరు ఎంచుకునే ప్రీస్కూల్‌కు లేదా ఇతర సమాజ మద్దతులకు మారే విషయంలో సహాయం అందిస్తారు

మీ Birth to Three టీమ్‌లో మీతో సన్నిహితంగా పనిచేసే వ్యక్తే మీ సేవా సమన్వయకర్త. మీరు, సేవా సమన్వయకర్త ఇద్దరూ కలిసి బృందానికి ఉమ్మడి కెప్టెన్లుగా ఉంటారు. అదేసమయంలో, ఇతర ప్రారంభ జోక్య ప్రొవైడర్లు, మీ చిన్నారి శిశు సంరక్షణ ప్రొవైడర్, మీ శిశువు వైద్యుడు లాంటివారు మీ బృందంలో అదనపు సభ్యులుగా ఉండవచ్చు. మీ సేవా సమన్వయకర్త ప్రారంభ జోక్య వ్యవస్థ దాటడానికి మీకు మార్గనిర్దేశం చేస్తారు, మీకు ఇకపై సహాయసహకారాలు అవసరం లేనప్పుడు లేదా మీ చిన్నారికి మూడేళ్లు నిండినప్పుడు దానిని విడిచి వెళ్లడానికి మిమ్మల్ని సిద్ధం చేస్తారు.

# IFSP అంటే ఏమిటి?

మీ Individual Family Service Plan (IFSP, ఇండివిడ్యువల్ ఫ్యామిలీ సర్వీస్ ప్లాన్) అనేది మీ చిన్నారికి, మీ కుటుంబానికి ప్రారంభ జోక్య సేవలు, సహాయ సహకారాలు అందిస్తున్న Birth to Three కార్యక్రమానికీ మీకూ మధ్య రూపొందించబడే ఒక ఒప్పందం. మీ ప్లాన్ చట్టబద్ధమైన ఒక పత్రం. ఏం జరగబోతోంది; ఎవరు భాగం కానున్నారు; మరియు ఎప్పుడు, ఎక్కడ సహాయ సహకారాలు అందిస్తారు, ఎంతకాలం అందిస్తారు లాంటివాటిని మీ బృందంలోని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవడానికి దాన్ని రూపొందిస్తారు. మీ ప్రాధాన్యతలకు, మీ చిన్నారి, మీ కుటుంబ అవసరాలకు తగినట్లు IFSP ఇంకా ఉందని నిర్ధారించుకోవడం కోసం మీరు మరియు మీ బృందం (వేర్వేరు విభాగాలకు చెందిన కనీసం ఇద్దరు వ్యక్తులు, వారిలో ఒకరు తప్పనిసరిగా మీ సేవా సమన్వయకర్తగా ఉండాలి) కనీసం ప్రతి ఆరు నెలలకు ఒకసారి లేదా అవసరమైనన్ని సార్లు దాన్ని సమీక్షిస్తారు.

## IFSP మీటింగ్ అంటే ఏమిటి?

తల్లిదండ్రులుగా లేదా సంరక్షకుని(లు)గా మీరూ అలాగే మీ సేవా సమన్వయకర్త అన్ని IFSP మీటింగ్స్ తప్పనిసరిగా హాజరు కావాలి. మీ చిన్నారి గురించిన అభివృద్ధి మూల్యాంకనం మరియు అంచనా సమాచారం సేకరించి దాన్ని పూర్తి చేయడంలో సహాయపడిన ప్రొవైడర్ కూడా మొదటి IFSP మీటింగ్‌లో ఉంటారు. ఇతరులను అంటే కుటుంబ సభ్యులను, మీ శిశు సంరక్షణ ప్రొవైడర్‌ను అలాగే దానిలో పాల్గొనాలని మీరు భావించే మీ స్నేహితులను లేదా వేరే ప్రొవైడర్‌ను కూడా మీరు ఆ మీటింగ్‌కు ఆహ్వానించవచ్చు. వారు హాజరు కాలేకపోయినప్పటికీ, వారి సమాచారాన్ని పంచుకోవచ్చు, ప్లాన్‌లో వారిని చేర్చవచ్చు. ఈ ప్లాన్‌లో ఉన్న మరో ప్రాముఖ్యమైన వ్యక్తి మీ చిన్నారి ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ ప్రొవైడర్ (PHCP), అభిప్రాయం తెలుసుకోవడానికి వారిని సంప్రదిస్తారు.

IFSP మీటింగ్‌లో మీరు, మీ కుటుంబ సభ్యులు ఎంత ఎక్కువగా భాగం వహిస్తే, మీ ప్లాన్ అంత అర్థవంతంగా ఉంటుంది. మీకు ఏది ప్రాముఖ్యమో, మీ చిన్నారికి ఏది అవసరమని మీకు అనిపిస్తుందో చెప్పండి. మీ చిన్నారిని వివరించే మూల్యాంకనాలు, అంచనాల గురించి మీకు ఏవైనా సందేహాలు ఉంటే అడగండి.



# మీ చిన్నారి, మీ కుటుంబం గురించి ముఖ్యమైన సమాచారం

- మీ చిన్నారికి ఏది ఇష్టం? ఏది ఇష్టం లేదు?
- మీ చిన్నారికి చిరాకు పుట్టించేవి ఏమిటి?
- మీ చిన్నారి చిరాకు తగ్గించడానికి ఇప్పటికే మీరు ఏ ప్రయత్నాలు చేశారు?
- రోజంతా మీ చిన్నారి ఏం చేస్తుంది?
- మీ చిన్నారి ప్రవర్తనలో మార్పులు రావడానికి మీ జీవితంలో గానీ, మీ చిన్నారి జీవితంలో గానీ పెద్ద మార్పులు ఏవైనా జరిగాయా?
- ఒక కుటుంబంగా మీరు ఏ పనులు చేయడానికి ఇష్టపడతారు? స్నేహితులతో ఏం చేస్తారు?
- ఏ వ్యక్తులు, ఏజెన్సీలవారు మీకు సహాయపడతారు?
- మీ చిన్నారి అవసరాలు తీర్చే విషయంలో మీ కుటుంబ బలాలు ఏమిటి?
- మీ చిన్నారి లేదా కుటుంబం గురించి బృందం ఇంకా ఏం తెలుసుకోవాలని మీరు కోరుకుంటున్నారు?

IFSPని తయారు చేయడానికి మీరు, మీ కుటుంబంతో సహా బృందంలోని సభ్యులందరూ కలిసి పనిచేస్తారు. సమాచారాన్ని సమీక్షించడం, ఎంపికలు చేయడం మరియు IFSP ఫలితాలను తయారుచేయడం ద్వారా ఇది జరుగుతుంది. ఫలితాలనేవి మీరు, మీ కుటుంబం సాధించడానికి కృషిచేయాలనుకున్న లక్ష్యాలు. ఈ చర్చల సమయంలో, ఆ ఫలితాలు రాబట్టడానికి మీరు ఏ కార్యకలాపాల్లో పాల్గొనాలనుకుంటున్నారో సూచించవచ్చు. మీ చిన్నారి, కుటుంబం విషయంలో మీరు కోరుకున్న ఫలితాలు రావడానికి సహాయం చేసే కార్యకలాపాల, ప్రారంభ జోక్య సేవల విషయంలో కూడా మీరు నిర్ణయం తీసుకుంటారు



# Individuals with Disabilities Education A (IDEA, ఇండివిడ్యువల్స్ విత్ డిసెబిలిటీస్ ఎడ్యుకేషన్ యాక్ట్), పార్ట్ C (ప్రారంభ జోక్యం) క్రింద సహాయ సహకారాలు మరియు సేవలు

బృందంలోని ఇతర సభ్యుల మద్దతుతో మీ ప్రాథమిక సేవా ప్రొవైడర్ (మీ సేవా సమన్వయకర్త కూడా వీరే కావచ్చు) మీకు క్రింది సహాయ సహకారాలు మరియు సేవలు అందేలా సహాయపడవచ్చు:

- సహాయక సాంకేతికత
- సంకేతాలిచ్చే భాష
- కుటుంబ శిక్షణ, కౌన్సిలింగ్ మరియు గృహ సందర్శనాలు
- ఆరోగ్యం
- నర్సింగ్
- పోషణ
- ఆక్యుపేషనల్ థెరపీ (OT)
- ఫిజికల్ థెరపీ (PT)
- మానసిక మద్దతు
- సేవా సమన్వయం
- సంజ్ఞా భాష
- సామాజిక పని
- ప్రత్యేకమైన ఉపదేశం
- మాటలు, భాష
- IFSP ద్వారా గుర్తించబడిన ఇతర సహాయ సహకారాలు పొందడానికి అవసరమైతే రవాణా లేదా మైలేజ్ రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం
- దృష్టి మరియు చలనం



# IDEA పార్ట్ C క్రింద తల్లిదండ్రుల హక్కులను, చెల్లింపుల వ్యవస్థను అర్థం చేసుకోవడం

సమాఖ్య చట్టం ప్రకారం, మీరు మీ హక్కులను అర్థం చేసుకున్నారని, సేవలు ప్రారంభించే ముందు అనుమతి ఇస్తున్నారని మీరు తప్పక సూచించాలి. IFSP మీద మీ సంతకం అనేది పూర్తి IFSPతో మీరు అంగీకరిస్తున్నట్లుగా సూచిస్తుంది. రాసివున్నట్టుగా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ప్రారంభ జోక్య సేవలు ప్రారంభించడానికి మీరు అనుమతి ఇవ్వవచ్చు, అదే సమయంలో వేరే వాటి విషయంలో విభేదించవచ్చు లేదా వేరేవి వద్దనవచ్చు. కొత్త IFSPని మీరు పూర్తిగా అంగీకరించకపోతే, సమస్యను పరిష్కరించడానికి మీరు, మీ బృందం తప్పనిసరిగా ప్రయత్నించాలి. ఏ సహాయ సహకారాలు ఇవ్వాలని నిర్ణయించారో అవి తప్పనిసరిగా అంచనా వేయబడిన ప్రారంభ తేదీ నుండి మొదలవ్వాలి.

Individuals with Disabilities Education Act (IDEA)లోని పార్ట్ C ప్రకారం, తమ ప్రారంభ జోక్య సేవలకు నిధులు ఎక్కడి నుండి వస్తాయో రాష్ట్రాలు గుర్తించాలి. అవి రాష్ట్ర, ప్రైవేట్ వనరులు మరియు ఫెడరల్ నిధుల (నిధులు అందించే చిట్టచివరి దాతగా దీనిని పరిగణించాలి) వంటి వాటి ద్వారా సేకరించవచ్చు,

కనెక్టికట్‌లో, Birth to Three సేవలకు అయ్యే ఖర్చులో సుమారుగా 80% మొత్తం రాష్ట్ర మరియు సమాఖ్య నిధుల ద్వారా సమకూరుతోంది. మిగితా 20% మొత్తం కుటుంబాల ప్రైవేట్ వైద్య బీమా నుండి వసూలు చేయబడుతుంది.

మీ తల్లిదండ్రుల హక్కులు మరియు చెల్లింపుల వ్యవస్థ గురించి మీకు మరింత సమాచారం కావాలనుకుంటే, దయచేసి మీ సేవా సమన్వయకర్త మీకు ఇచ్చిన Parent Rights and Early Intervention Funding బ్రోషర్ చూడండి, లేదా **birth23.org/families/family-resources/** సందర్శించండి.



Connecticut Birth to Three System

OEC

# Birth to Threeలో నా బాధ్యతలు ఏంటి?

మీ చిన్నారికి సంబంధించిన Birth to Three బృందంలో అత్యంత ముఖ్యమైన సభ్యునిగా, ప్రతి సందర్శనలోనూ చురుగ్గా భాగం వహించాల్సిన బాధ్యత మీకు ఉంది. మీ Birth to Three సభ్యులు మిమ్మల్ని వివరంగా చెప్పాల్సిన జవాబులు రాబట్టే ప్రశ్నలు అడుగుతారు, కోచింగ్ ఇస్తారు, కొన్ని చేసి చూపిస్తారు, ప్రయత్నించి చూడమని చెప్తారు, అలా దీనిలో మీరు పాల్గొనేలా చేస్తారు. తాము చెప్తున్న ప్రతీది మీరు అర్థం చేసుకునేలా చూస్తారు, సందర్శనల మధ్యలో మీ చిన్నారితో ఈ కొత్త నైపుణ్యాలు ఉపయోగించడంలో మీకు ఇబ్బంది లేదని నిర్ధారించుకుంటారు.

ఒక సందర్శన సమయంలో మీరు చురుగ్గా పాల్గొనడానికి దిగువన ప్రస్తావించిన కొన్ని పనులు చేయవచ్చు:

- భోజన సమయం, స్నానం చేయించే సమయం, చిన్నారిని సంరక్షణ కేంద్రానికి దించి రావడం లేదా ఇంటి చుట్టుపక్కల నడక కోసం తీసుకెళ్లడం లాంటి వాటిలో మీరు ఏ పనిచేస్తున్నప్పుడు మీ ప్రొవైడర్ సహాయం అవసరమో ఆ సమయంలో మీ సందర్శనను షెడ్యూల్ చేసుకోండి.
- గత సందర్శన సమయం నుండి మీరు ప్రయత్నించిన వ్యూహాలవల్ల వచ్చిన ఫలితాల గురించి మాట్లాడండి.
- సందర్శన సమయంలో సాధన చేయండి, మీకు ఏమి చేయాలో అర్థంకాకపోతే ప్రశ్నలు అడగండి.
- మీ ప్రాథమిక సేవా ప్రొవైడర్‌తో కలిసి సందర్శనల మధ్య ప్లాన్‌ను తయారుచేయండి, మీరు చేయాలనుకుంటున్న ఒక పనిని, మీ ప్లాన్‌కు సహాయం చేసే వ్యూహాలను గుర్తించండి.
- దానికి సంబంధించి గత Birth to Three సందర్శన సమయం నుండి మీ చిన్నారి మీద ప్రభావం చూపగల ఏదైనా జరిగితే అది చెప్పండి. వైద్య లేదా బయటి మూల్యాంకనాల గురించి కూడా మీరు చెప్పవచ్చు.



# నేను నా సందర్శన నుండి ఏవిధంగా ఎక్కువ ప్రయోజనం పొందగలను?

## మీ సందర్శనకు ముందు

- పూర్తి సిద్ధంగా ఉండండి. మీకు అనుకూలమైన సమయంలో మీ సందర్శనను షెడ్యూల్ చేయండి. అలా చేస్తే, సందర్శన సమయంలో మీరు చురుగ్గా భాగం వహించగలుగుతారు. దీనికి తోబుట్టువులు, ఇతర కుటుంబ సభ్యులు లేదా సంరక్షకులు రావచ్చు, వారు అందుబాటులో ఉంటే, సందర్శనలో భాగం వహించమని ఆహ్వానించబడతారు.
- ఎజెండాను రూపొందించండి. మీ Birth to Three ప్రొవైడర్(లు) ఏ కార్యకలాపాన్ని గమనించాలని మీరు కోరుకుంటున్నారో, మీ సందర్శనలో మీరు ఏమి చర్చించాలనుకుంటున్నారో వారికి తెలియజేయండి. గత సందర్శన నుండి మీకు ఏవైనా ప్రశ్నలు ఉంటే వాటిని రాసిపెట్టుకోండి.
- మీ గత సందర్శన నుండి ఏం జరిగిందో చెప్పడానికి సిద్ధంగా ఉండండి. వైద్యుడి వద్దకు వెళ్లడం లేదా అలవాటుగా చేసే పనుల్లో మార్పులు చేయడం లాంటివి ఏవైనా చెప్పడం ముఖ్యమని మీకు అనిపించేవాటి గురించి ఆలోచించండి లేదా వాటి జాబితా తయారుచేయండి. ఏ సలహాలు బాగా పనికొచ్చాయో, అవి అంతగా పని చేయలేదో ఆలోచించండి.

## మీ సందర్శన సమయంలో

- ప్రశ్నలు అడగండి. చెప్తున్న సమాచారం మీకు అర్థమయ్యేలా చూసుకోండి. ఏదైనా ఎందుకు చేస్తున్నారో మీకు అర్థం కాకపోతే, దాని గురించి అడగండి. అది ఉపయోగపడితే, రాతపూర్వకంగా ఆ సమాచారాన్ని ఇవ్వమని కోరండి.
- మరొకసారి చేసి చూపించమని అడగండి. మీకు ఏదైనా అర్థం కాకపోతే, దానిని మళ్లీ చేసి చూపించమని అడగండి. సందర్శన సమయంలో వ్యూహాలను కలిసి సాధన చేయండి. చేసి చూపించి ఇచ్చే నిర్దేశాల వల్ల చక్కగా నేర్చుకోగలుగుతారు.
- సందర్శనల మధ్య మీరు వ్యూహాలను ఎలా అమలు చేయాలనుకుంటున్నారో చర్చించండి. సందర్శన ఎంత ముఖ్యమో సందర్శనల మధ్య సాధన సమయం కూడా అంతే ముఖ్యం. రోజువారీ కుటుంబ కార్యకలాపాల సమయంలో వ్యూహాలను, కార్యకలాపాలను ఉపయోగించే విధానాల గురించి తప్పక మాట్లాడండి.

## విజయాలను వేడుక చేసుకోండి! అతిచిన్న విజయాలను కూడా!

## మీ సందర్శన తర్వాత

- తెలుసుకున్నవాటిని ప్రయత్నించి చూడండి. మీరు ప్లాన్ చేసిన కార్యకలాపాల్లో మీరు నేర్చుకున్న కొత్త వ్యూహాలను సాధన చేయండి. ఏది పనిచేస్తోంది? ఏది పనిచేయడం లేదు?
- వాటి గురించి రాసి ఉంచుకోండి. సందర్శనల మధ్య తలెత్తే ప్రశ్నలను జ్ఞాపకం పెట్టుకోవాలని లేదా వాటిని ఒక నోటుపుస్తకంలో రాసి ఉంచుకోవాలని గుర్తుంచుకోండి.
- సరదాగా ఉండండి. ఉత్తమ బోధన మరియు అభ్యసం మీరు, మీ చిన్నారి సరదాగా ఉన్నప్పుడే జరుగుతుంది.



# BIRTH TO THREE ని విడిచిపెట్టడానికి ఏది సరైన సమయం?

మీ కుటుంబపు Birth to Three అనుభవంలోని ప్రతి దశలోనూ భవిష్యత్తు గురించి ఆలోచించి ప్రణాళిక వేసుకోవడం మంచిది. మారడం గురించిన చర్చ అనేది మీ మొదటి IFSP మీటింగ్‌తో మొదలై Birth to Threeలో మీ కుటుంబం గడిపే సమయమంతా కొనసాగుతుంది. Birth to Three నుండి వైదొలగాలనుకుంటే, మీరు ఏ సమయంలోనైనా మీ సేవా సమన్వయకర్తకు తెలియజేయవచ్చు; లేదా మీ చిన్నారికి ఇకమీదట ప్రారంభ జోక్యం అవసరం లేదనుకుంటే, Birth to Three సహాయ సహకారాలు ముగించడం గురించి మీ సేవా సమన్వయకర్త చర్చించవచ్చు. చట్టం ప్రకారం, మీ చిన్నారికి మూడేళ్లు వచ్చినప్పుడు చాలా Birth to Three సేవలు, సహాయ సహకారాలు ముగుస్తాయి. Birth to Threeకి వీడ్కోలు చెప్పడానికి మీరు ప్రణాళిక వేసుకుంటున్నప్పుడు మీ జీవితంలోకి కొత్త భాగస్వాములు ప్రవేశించవచ్చు. మీ చిన్నారి మూడేళ్లు నిండక ముందే నిష్క్రమిస్తే లేదా మీ చిన్నారికి ప్రారంభ బాల్యదశకు చెందిన ప్రత్యేక విద్య భవిష్యత్తులో అందకపోతే, మీ సమాజంలో మీకు అందుబాటులో ఉన్న ఇతర కార్యకలాపాలు గుర్తించే విషయంలో మీ సేవా సమన్వయకర్త మీతో కలిసి పని చేస్తారు.





# కమ్యూనిటీ కార్యకలాపాలు



- గ్రంథాలయ కథల గంటలు
- స్థానిక క్రీడా బృందాలు
- ప్రారంభించడం
- ఉల్లాస కార్యక్రమాలు
- కమ్యూనిటీ నర్సరీ పాఠశాలలు
- శిశు సంరక్షణ కేంద్రాలు




మీరు, మీ చిన్నారి ఆస్వాదించే అనేక కమ్యూనిటీ ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. మీరు కోరుకుంటే, ఫలానా కార్యక్రమంలో ఎలా చేరాలి, నిధుల ఏర్పాటు లేదా స్కాలర్‌షిప్ గురించిన సమాచారం ఎలా సేకరించాలి లాంటి వాటి విషయంలో మీ సేవా సమన్వయకర్త మీకు సహాయం చేస్తారు. Birth to Three సేవలు ముగియనున్నాయని, మీ మార్పు ప్లాన్ తయారు చేయడానికి మార్పు గురించిన మీటింగ్ జరుగుతుందని తెలియజేసే ముందస్తు రాతపూర్వక నోటీసు మీరు అందుతుంది.

మూడేళ్లు దాటిన తర్వాత మీ చిన్నారికి ప్రత్యేక విద్యా సేవలు అవసరమైతే, ప్రారంభ బాల్యదశ ప్రత్యేక విద్య మరియు దాని సంబంధిత సేవలు పొందడానికి మీ చిన్నారి అర్హతను నిర్ధారించడానికి మీ స్థానిక ప్రభుత్వ పాఠశాల వ్యవస్థతో కలిసి పనిచేయడంలో మీ సేవా సమన్వయకర్త మీకు సహాయం చేస్తారు.

ఈ మార్పు కోసం ప్రణాళిక ఎప్పుడైనా ప్రారంభించవచ్చు. అయితే, అది ఎక్కువగా మీ చిన్నారికి మూడేళ్లు నిండడానికి మిగిలి ఉండే తొమ్మిది నెలల సమయంలో జరుగుతుంది. కొన్ని అర్హతలు ఉంటే, 3 ఏళ్లు దాటిన వారికి (3 ఏళ్లు దాటిన వారికి EIS) అందుబాటులో ఉన్న ప్రారంభ జోక్య సేవలు, సహాయ సహాయ సహకారాలు పొందడానికి కొందరు పిల్లలు అర్హులౌతారు. మార్పు ప్రక్రియ మరియు 3 ఏళ్లు దాటిన వారికి EIS గురించి మరింత సమాచారం కోసం, దయచేసి హ్యాండ్‌బుక్ III: గైడ్ టూ ట్రాన్సిషన్ చూడండి.